## మెజార్టీ ఎంపీ స్థానాలు గెలిపించుకుందాం

- హామీలు నెరవేర్చే వరకు కాంగ్రెస్‌ను వెంటాడుదాం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు

వెల్దండలో బీఆర్ఎస్ కార్యకర్తలతో ముచ్చటిస్తున్న కేటీఆర్

వెల్దండ, ఫిబ్రవరి 25: తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చేవరకు కాంగ్రెస్‌ను వెంటాడుదామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు అన్నారు. ఆదివారం అచ్చంపేట నుంచి హైదరాబాద్ వెళ్తున్న కేటీఆర్ వెల్దండ సమీపంలోని కేవీఆర్ ఫుడ్ విలేజ్ పార్కులో అచ్చంపేట, నాగర్ కర్నూల్, గద్వాల ఎమ్మెల్యేలు గువ్వల బాలరాజు, మర్రి జనార్దన్ రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి టీ తాగారు. ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలతో కాసేపు ముచ్చటిస్తూ అధికారంలో లేమని ఎవరూ అధైర్యపడొద్దని, ప్రజలకు అండగా ఉందామన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా ప్రజల పక్షాన నిలబడదామన్నారు. సీటు ఎవరికి కేటాయించినా బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, కౌన్సిలర్ సూర్యప్రకాశ్‌రావు, మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్యగౌడ్, సింగిల్‌విండో డైరెక్టర్ శేఖర్ ముదిరాజు, మధుసూదన్ రెడ్డి, ఎడ్మ వెంకట్‌రెడ్డి, తిర్మల్‌రావు, నర్సింహ ముదిరాజ్, కొండల్‌యాదవ్, శివ తదితరులు ఉన్నారు.

## కొట్ర చౌరస్తాలో కేటీఆర్‌కు ఘన స్వాగతం

వెల్దండ మండలం కొట్రచౌరస్తాలో కేటీఆర్‌కు బొకే అందజేసి స్వాగతం పలుకుతున్న కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం

వెల్దండ/కల్వకుర్తి, ఫిబ్రవరి 25: బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు వెల్దండ మండలం శ్రీశైలం బైపాస్ కొట్ర చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. అచ్చంపేట నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశానికి ఆయన వెళ్తున్న విషయం తెలుసుకున్న వెల్దండ, కల్వకుర్తి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వందలాదిగా కొట్ర గేటు వద్దకు చేరుకొని ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం కేటీఆర్‌కు బొకే అందజేశారు. వాహనంపై నుంచి కార్యకర్తలకు కేటీఆర్ అభివాదం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్, జెడ్పీటీసీ వెంకటేశ్, నాయకులు కృష్ణయ్య, వెంకటేశ్వర్‌రావు, ఆర్.కే.గౌడ్, నర్సింహ ముదిరాజు, తిర్మల్‌రావు, మధుసూదన్ రెడ్డి, శ్రీను, శివ, సాయిలు, జంగయ్య, ప్రసాద్, రాజుచారి ఉన్నారు.

## సమాజ రుగ్మతల నిర్మూలనకే 'మట్టివాసన'

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ మల్లికార్జున్

- అసిస్టెంట్ ప్రొఫెసర్ మల్లికార్జున్

నాగర్‌కర్నూల్‌టౌన్, ఫిబ్రవరి 25 : సమాజంలోని రుగ్మతల నిర్మూలనకు ప్రతిబింబించే కవిత్వమే మట్టి వాసన అని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ మల్లికార్జున్ అన్నారు. జిల్లా కేంద్రంలోని నేషనల్ హైస్కూల్‌లో నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంత ప్రైవేట్ వైద్యులు లఘు చిత్రాల నిర్వాహకులు నాగరాజు రచించిన మట్టి వాసన కవిత్వ సంపుటిని జర్నలిస్ట్, సాహిత్య అభిమాని కందికొండ మోహన్‌తో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో అసమానతలను, అంటరానితనం, మూఢ నమ్మకాలను నిర్మూలించే కవిత్వం రాశారన్నారు. సమాజమార్పు కోసం అట్టడుగు వర్గాల జీవితాలను కవితా వస్తువులుగా తన అనుభవాలతో కవితలు రాశాడని, మానవీయకోణంలో ఇంకా పదునైన కవితలతో మరిన్ని రచనలు సమాజాన్ని మేల్కొల్పే చైతన్యగీతాలుగా కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలో వనపట్ల సుబ్బయ్య, పుస్తక సమీక్షకులు కాశన్న, వహీద్‌ఖాన్, మద్దిలేటి, దినకర్, లలిత, భూపాల్‌రెడ్డి, యాదగిరి పాల్గొన్నారు.

## ఘనంగా రథోత్సవం

కల్వకుర్తి రూరల్, ఫిబ్రవరి 25: కల్వకుర్తి మండలం రఘుపతిపేట రామగిరిలోని సీతారామచంద్ర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు కనుల పండువ గా కొనసాగుతున్నాయి. ఆదివారం తెల్లవారుజామున ఆలయ ఆవరణలో రథోత్సవం నిర్వహించారు. రంగురంగుల పుష్పాలతో అలంకరించి, ఉత్సవ మూర్తులను రథంలో ఉంచి, ఆలయ ఆవరణలో ఊరేగించారు. భక్తులు, పరిసర గ్రామాల ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి ఆలయంలో పూజలు చేశారు. రామచంద్రుని నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. సోమవారం మహా మంగళ హారతి, బండలాగుడు పోటీలతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ భీమయ్య, నాయకులు బచ్చయ్య, అంజయ్యగౌడ్, బాలస్వామి, రామగిరి, రఘుపతిపేట గ్రామాల ప్రజలు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ప్లాట్లు కొనబడును
★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, పసుమాముల, రామోజీ, కోహెడ, సాగర్ పంపు, గుంతపల్లి, బాటసింగారం, తూప్రాన్‌పేట్, మల్కాపురం, పోచంపల్లిలో ప్లాట్లు కొనబడును. J.సుధాకర్ గౌడ్: 9948172307, 9390846522.
NT-313886

WANTED
★హైదరాబాద్‌లో అర్జెంటుగా కొండాపూర్‌కి సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. మంచి జీతం, భోజనం, వసతి కలదు. సంప్ర: 9392663777, 9246663777, 9290003999.
NT-313897-All

FINANCIAL SERVICES
★రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయ, వ్యాపార రుణం, అతి తక్కువ వడ్డీ రేటుతో, సిబిల్ అవసరం లేదు! NPA కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఏజెంట్స్ కావలెను. నొవా ఫైనాన్స్, ఫోన్: 7696660523.
NT-311956-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

# కేటీఆర్ సభకు బీఆర్ఎస్ శ్రేణులు

అచ్చంపేటరూరల్: ఐనోల్ నుంచి సమావేశానికి హాజరైన బీఆర్ఎస్ శ్రేణులు

అచ్చంపేటకు తరలుతున్న వంగూరు మండల బీఆర్ఎస్ నేతలు

అచ్చంపేటరూరల్, ఫిబ్రవరి 25: పట్టణంలోని బీకే పంక్షన్ హాల్ లో ఆదివారం అచ్చంపేట నియోజకవర్గ పార్లమెంట్ స్థాయి సమావేశానికి మండలంలోని బీఆర్ఎస్‌శ్రేణులు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. మండలంలోని బీఆర్ఎస్‌కు చెందిన మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేశారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ పర్వతాలు తెలిపారు.

**తాడూరు మండలం నుంచి..**

తాడూరు, ఫిబ్రవరి 25 : జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నాగర్‌కర్నూల్ నియోజకవర్గ సన్నాహక సమావేశానికి మండలంలోని వివిధ గ్రామాల నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివెళ్లినట్లు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు యార రమేశ్ తెలిపారు. సమావేశానికి తరలివెళ్లిన వారిలో ఎంపీపీ శ్రీదేవి, వైస్ ఎంపీపీ శివలీల, సింగిల్‌విండో చైర్మన్ సమ్మద్‌పాషా, నాయకులు రమణ, పరమేశ్వర్‌రెడ్డి, శేఖర్‌గౌడ్, చిన్న రాములు, అనిల్‌రెడ్డి, మశ న్న, పర్వతాలు, కృష్ణయ్య, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**వంగూరు మండలం నుంచి..**

వంగూరు, ఫిబ్రవరి 25: నాగర్‌కర్నూల్ పార్లమెంటరీ స్థాయి బీఆర్ఎస్ అచ్చంపేట నియోజకవర్గ సన్నాహక సమావేశానికి ఆదివారం మండలం నుంచి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, ఎం పీపీ భీమమ్మ లాలూయాదవ్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున పార్టీ నాయకులు, ముఖ్యకార్యకర్తలు తరలివెళ్లారు. తరలిన వారిలో గణేశ్‌రావు, ప్రవీణ్‌రెడ్డి, శ్రీపతిరావు, ఆనంద్ రెడ్డి, రాజేందర్‌రెడ్డి, పర్వతాలు, శేఖర్, రాజు, అంజితో పాటు పలువురు పాల్గొన్నారు.

తాడూరు మండల నాయకులు

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

ఉప్పునుంతల, ఫిబ్రవరి 25: మండలంలోని సదగోడు–తిర్మలాపూర్ రహదారిలో ఆదివారం అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు ఏఎస్సై అంజయ్య తెలిపారు. ఎలాంటి అనుమతి లేకుండా సదగోడు నుంచి అచ్చంపేటకు అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని డిండి చింతపల్లి గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ సోయేల్ పై కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై తెలిపారు.

## బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా నల్లమల వాసి

అచ్చంపేటరూరల్, ఫిబ్రవరి 25: బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా అచ్చంపేట మండలం సింగారం గ్రామానికి చెందిన జర్పుల గణేశ్ నియమితులయ్యారు. ఈ మేరకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆదేశాలమేరకు ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జె.కళ్యాణ్ నాయక్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా గణేశ్‌ను పలువురు అభినందించారు.

# 'బీటీ'కి నోచుకోని మట్టిరోడ్లు

చర్లతిరుమలాపూర్ నుంచి చర్లఇటిక్యాలకు వెళ్లే మట్టి రోడ్డు

తాడూరు, ఫిబ్రవరి 25 : మండలంలోని పలు గ్రామాల్లో మట్టిరోడ్లకు ఇప్పటికీ మోక్షం లభించలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. మండలంలోని చర్లతిరుమలాపూర్ నుంచి చర్లఇటిక్యాల వెళ్లే రోడ్డు, చర్లతిరుమలాపూర్ నుంచి కుమ్మెరకు, పర్వతాయిపల్లి తండా నుంచి భలాన్‌పల్లి, భలాన్‌పల్లి నుంచి పాపగల్, ఎట్టిధర్‌పల్లి నుంచి గుంతబండతండా, ఆకునెల్లికుదురు నుంచి ఎంగంపల్లి, అల్లాపూర్ నుంచి తాళ్లపల్లి, గుంతకోడూరు నుంచి యా దిరెడ్డిపల్లి, తాడూరు నుంచి కొమ్ముగుట్టన ఉన్న అయ్యప్ప ఆలయం వరకు ఉన్న మట్టిరోడ్లను బీటీరోడ్లుగా మార్చకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నామని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి బీటీ రోడ్లుగా మార్చాలని కోరుతున్నారు.

# మామిడి రైతును వెంటాడుతున్న తెగుళ్లు

- రాలుతున్న పూత, పిందె
- సస్యరక్షణ చర్యలు తప్పనిసరి
- ఉద్యానశాఖాధికారి లక్ష్మణ్

సింగవట్నం శివారులో విరగబూసిన మామిడిపూత

కొల్లాపూర్, ఫిబ్రవరి 25: ప్రస్తుతం మామిడి చెట్లకు ఆశాజనకంగా పూత కనిపిస్తున్నది. రెండు మూడేళ్లుగా దిగుబడి లేక దిగులుపడ్డ రైతులు విరగ బూసిన పూతను చూసి ఈ సారి అధిక దిగుబడులు వచ్చే అవకాశం ఉందని సంతోషపడుతున్న సమయంలో మామిడి తోటలు తెగుళ్ల బారిన పడుతుండడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పూతకు బూడిద తెగుళు సోకడంతో రైతులు రూ.వేలు వెచ్చించి క్రిమిసంహారక మందు స్ప్రే చేస్తున్నారు. పూత దశలో సస్యరక్షణ చర్యలు తీసుకుంటే అధిక దిగుబడులు సాధించే అవకాశం ఉంటుందని కొల్లాపూర్ డివిజన్ ఉద్యానశాఖ అధికారి లక్ష్మణ్ రైతులకు సూచిస్తున్నారు.

నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మామిడి దేశంలోనే కాకుండా ఖండాంతరాల్లో ఖ్యాతి గడించింది. ఉమ్మడి పాలమూరు జిల్లాలోనే కొల్లాపూర్ నియోజకవర్గంలో 26వేల ఎకరాల్లో రైతులు మామిడి తోటలు సాగుచేస్తున్నారు. ఈ ప్రాంతంలో మామిడితోటల్లో అధిక శాతం బెనిషాన్ సాగుతో గ్రీన్ బెల్ట్‌గా మారింది. పండు రుచిలోనూ, నాణ్యతలోనూ ఎంతో శ్రేష్ఠంగా ఉంటుంది. వాతావరణ పరిస్థితులు అనుకూలిస్తే ఎకరాకు సగటున 3 టన్నుల నుంచి 4టన్నుల వరకు దిగుబడి వస్తుంది. ప్రతి ఏటా కొల్లాపూర్ డివిజన్ నుంచి వేలాది క్వింటాళ్ల మామిడి కాయలను బెంగుళూర్, ముంబై, హైదరాబాద్ వంటి నగరాలకు ఎగుమతి అవుతున్నాయి. గత దశాబ్దిన్నర క్రితం ఢిల్లీలో జాతీయ స్థాయిలో నిర్వహించిన పండ్ల ప్రదర్శనలో కొల్లాపూర్ మామిడిపండ్లు రారాజుగా ఎంపికైన విషయం విధితమే. ఇక్కడ రైతులు బేనిషాన్, తోతాపురి, బంగినపల్లి, చిన్న రసాలు, పెద్ద రసాలు, రాణిపసందు రకాల మామిడితోటలను సాగు చేస్తున్నారు. రెండు మూడేళ్లుగా మామిడి దిగుబడి సరిగా రాలేదు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా చీడపీడలతో మామిడి రైతులు కుదేలయ్యారు. ఈఏడాది మామిడి పూత విరబూసింది. కానీ వాతావరణం ప్రతికూల పరిస్థితులతో మామిడి పూతకు బూడిద తెగుళు సోకింది. దీంతో పూత పైన పేను పురుగు సోకి రసాన్ని పీల్చడంతో నల్లబారి ఈనెలుగా అక్కడక్కడ చెట్టుపై కనిపిస్తున్నాయి. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం పూత పిందె స్థాయికి వచ్చిందని, ఈ పూత నిలిస్తే మంచి దిగుబడి రానున్నట్లు ఉద్యానశాఖ అధికారులు పేర్కొంటున్నారు. పూత నిలిచేందుకు తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యల గూర్చి డివిజన్ ఉద్యానశాఖ అధికారి లక్ష్మణ్ వివరించారు.

మామిడి చెట్టుకు క్రిమిసంహారక మందును స్ప్రే చేస్తున్న రైతు

**బూడిద తెగుళ్లు**

రాత్రులు చల్లని గాలులు, పగలు వేడి వాతావరణంలో పూత, పిందెపై తెల్లని పొడిలాంటి బూజు ఏర్పడుతుంది. ఈ శిలీంద్రం ఆశించడం మూలంగా పూత, పిందెలు రాలుతాయి.

**నివారణ చర్యలు**

నీటిలో కరిగే గందకం(సల్ఫర్)3 గ్రాములు లేదా హెక్సాకొనజోల్(కాన్టాఫ్ ప్లస్)2 మిల్లీలీటర్లు నీటికి కలిపి పిచికారీ చేయాలి. కొమ్మల కత్తిరింపులు, సమగ్ర ఎరువుల యాజమాన్యం, నీటి యాజమాన్యం, చీడపీడల యాజమాన్యం సకాలంలో పాటిస్తే అధిక, నాణ్యమైన దిగుబడి పొందవచ్చు.

**పిందె రాలడం..**

పిందె రాలడం తగ్గించడానికి 10లీటర్ల నీటికి 2 మిల్లీలీటర్ల ప్లానోఫిక్స్ కలిపి పూత రెమ్మలు పూర్తిగా తడిసేలా పిచికారీ చేసుకోవాలి. లేదా 2, 4–డి10 పీపీఎం(1గ్రాము2,4–డీ పొడిని 100 లీటర్ల నీటిలో కలిపి) ద్రావణాన్ని పిచికారీ చేయాలి.

**తామర పురుగు...**

తామర పురుగులు మామిడి పూత, కాయల నుంచి రసాన్ని పీల్చి నష్టం కలుగజేస్తాయి. ఇవి రెండుమిల్లీ మీటర్ల ఉండి, కొత్త చిగురు వచ్చే దశలో ఆకులపై చేరి రసాన్ని పీలుస్తాయి. దీంతో ఆకులు చిన్నవిగా ఉండి ఆ తరువాత తగ్గిపోతాయి. తామర పురుగులు పుష్పగుచ్చాలు, పిందెలపై చర్మం గీకి రసం పీల్చడంతో పక్క రంగులో చర్మం బీటలు వారి రాతి మంగు ఏర్పడుతుంది. కాయ నాణ్యత తగ్గిపోతుంది.

**నివారణ చర్య...**

ఈ పురుగుల నివారణకు టర్మిడాల్ 1.5 మిల్లీ లీటర్లు లీటరు నీటికి కలిపి నల్లపూత దశలో (పిందెలు ఎదిగే దశ)లో పిచికారీ చేయాలి. లేదా ల్యాండ సైహలోత్రిన్ 1 మిల్లీ లీటరు నీటికి కలిపి తెల్లపూత దశలో అంటే పూ మొగ్గ దశలో పిచికారీ చేయాలి.

## తేనెమంచు పురుగు..

తేనెమంచు పురుగు మూలంగా నవంబర్ నుంచి ఫిబ్రవరి నెలాఖరు వరకు మామిడి పంటలో అధిక నష్టం ఉంటుంది. తల్లి పిల్ల పురుగులు గుంపులుగా చేరి లేత ఆకులు, పుష్పగుచ్చాలు, పూలు, పిందెల నుంచి రసాన్ని పీలుస్తాయి. దీంతో పూత, పిందె ముందుగా వాడిపోయి రాలుతాయి. అంతే కాకుండా ఈ పురుగులు విసర్జించిన తేనె లాంటి తియ్యని పదార్థంపై మసి కారణమైన శిలీంధ్రాలు పెరుగుతాయి. దీనివల్ల ఆకులపై, పూత, కాయలపై నల్లని మసి మంగు ఏర్పడుతుంది. తోటల్లో కలుపు ఎక్కువగా వాతావరణం మబ్బుగా ఉండి, గాలిలో తేమశాతం ఎక్కువగా, ఉష్ణోగ్రత తక్కువగా ఉన్నప్పుడు ఈ పురుగు ఉధృతి అధికంగా ఉంటుంది. ఈ పురుగుల మూలంగా 20 నుంచి వందశాతం వరకు నష్టం వాటిల్లుతుంది.

## నివారణ చర్యలు..

మామిడితోటలో నీరు నిల్వ లేకుండా ఉంటే నీటి ఉధృతి తక్కువగా ఉంటుంది. లీటరు నీటికి ఫాన్పేమిడాన్ (డిమేడ్రాన్) 1మిల్లీ లీటరు లేదా మొనోక్రోటోఫాస్ 2.5 మిల్లీ లీటరు చొప్పున కలిపి పూత మొదలయ్యే, పిందెలు తయారయ్యే సమయాల్లో పూత ఆకులపైనే కాకుండా మొదళ్లపైన, కొమ్మలపైన పిచికారీ చేయాలి. పూత విచ్చుకోకముందే మందు జల్లాలి. పూత భాగా ఉన్నప్పుడు పిచికారీ చేస్తే పుప్పొడి రాలి పరాగ సంపర్కానికి తోడ్పడే కీటకాలు నశిస్తాయి. మొగ్గ దశలో కనిపిస్తే కరాటే 5 ఎఫ్‌సీ లేదా కాన్ఫిడార్ 0.5 మిల్లీ లీటరు లేదా థయోమిడాక్సామ్ 0.5 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేస్తే పూత, కాత సమయంలో తేనెమంచు పురుగును సమర్థవంతంగా నివారించవచ్చన ఉద్యాన శాఖ అధికారులు రైతులకు సూచించారు.

## రాష్ట్రస్థాయిలో విద్యార్థి ప్రతిభ

నాగర్‌కర్నూల్‌టౌన్, ఫిబ్రవరి 25 : జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన కవితల పోటీల్లో పెద్దకొత్తపల్లి మండలం వెన్నచర్ల జెడ్పీహెచ్ఎస్ విద్యార్థిని దీపిక ప్రతిభ కనబర్చి కన్సోలేషన్ బహుమతి సాధించిందని డీఈవో గోవిందరాజులు ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ వద్దు అనే అంశంపై దీపిక కవిత వినిపించిందని పేర్కొన్నారు. విద్యార్థినితో పాటు గైడ్ టీచర్ రాజశేఖర్‌రావును డీఈవో, జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి అభినందించారు.

## దరఖాస్తుల ఆహ్వానం

నాగర్‌కర్నూల్‌టౌన్, ఫిబ్రవరి 25: జిల్లా వైద్యఆరోగ్య శాఖలో ఖాళీగా ఉన్న పోస్టుల కాంట్రాక్ట్ పద్ధతిన భర్తీ చేసేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా శాఖాధికారి సుధాకర్‌లాల్ ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు www.nagarkurnool.telangana.gov.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు ఫారాలు తీసుకొని సోమవారం నుంచి 28వ తేదీ సాయంత్రం 5గంటల వరకు దరఖాస్తులను వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో అందజేయాలని పేర్కొన్నారు.

## అ'పూర్వ' కలయిక

1986 సంవత్సరానికి చెందిన పూర్వవిద్యార్థులు

నాగర్‌కర్నూల్‌టౌన్, ఫిబ్రవరి 25 : జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలురన ఉన్నత పాఠశాలలో 1986 సంవత్సరం పదోతరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం పట్టణంలోని హిమాలయ ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయసమ్మేళన కార్యక్రమం నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో పాల్గొనడానికి బ్రిటన్, కెనడా, అమెరికా తదితర దేశాల నుంచి తరలివచ్చారు. ఈ సందర్భంగా చిన్ననాటి జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. తమకు విద్యా, బుద్ధులు నేర్పించిన గురువులను స్మరించుకొని రాబోయే రోజుల్లో పాఠశాల అభివృద్ధి, తోటి స్నేహితులను ఆర్థికంగా ఆదుకునేలా కార్యచరణను రూపొందించుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఫసియొద్దీన్, రాజవర్ధన్‌రెడ్డి, నాగరాజు, ఆనంద్, ప్రసాద్, ఆహ్మద్‌ఖాన్, శివకుమార్, బాలరాజు పాల్గొన్నారు.

**పాలెంలో..**

సమేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

బిజినేపల్లి, ఫిబ్రవరి 25 : మండలంలోని పాలెం గ్రామంలోని తోటపల్లి సుబ్రహ్మణ్యశర్మ పాఠశాలకు చెందిన 1998 పదోతరగతి విద్యార్థులు ఆదివారం బాలాజీ గార్డెన్‌లో సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను సన్మానించారు. అనంతరం అలనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఉత్సాహంగా గడిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు హన్మంతరావు, గోపాలకృష్ణ, రామయ్య, పూర్వ విద్యార్థులు ప్రకాశ్, అహ్మద్, చందు, ప్రవీణ్, నిజాం, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ శంకర్‌పై దాడి పిరికి చర్య

కొల్లాపూర్, ఫిబ్రవరి 25: జర్నలిస్ట్ శంకర్‌పై దాడి పిరికిపందల చర్య అని తెలంగాణ మాదిగ దండోరా జిల్లా అధ్యక్షుడు దేవనికుమార్‌మాదిగ ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. శంకర్‌పై దాడికి కారణమైన వారిని అరెస్ట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కొడంగల్ నియోజకవర్గంలో పేదల అసైన్డ్ భూములను లాక్కుంటున్నారని ప్రశ్నించినందుకే శంకర్‌పై కాంగ్రెస్ నాయకులే దాడి చేశారని పేర్కొన్నారు. శంకర్‌పై రాళ్లదాడి వెనుక సీఎం రేవంత్‌రెడ్డి హస్తం ఉందని ఆరోపించారు. సమాజంలో జరిగే అక్రమాలను బహిర్గతం చేస్తూ ప్రజాస్వామ్యానికి పట్టుగొమ్మలైన జర్నలిస్టులపై దాడులతో భయభ్రాంతులకు గురి చేస్తూ వారిని అడ్డుకోలేరన్న వాస్తవాలను గుర్తించుకోవాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పాలనలో జర్నలిస్టులకు స్వేచ్ఛ లేకుండాపోయిందని పేర్కొన్నారు. ఈలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సీఎం చూడాలని కోరారు.

## రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగుల జిల్లా కమిటీ ఎన్నిక

నాగర్‌కర్నూల్‌టౌన్, ఫిబ్రవరి 25: నాగర్‌కర్నూల్ జిల్లా రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగుల కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా నారాయణ, ప్రధాన కార్యదర్శిగా స్వామి, ఉపాధ్యక్షులుగా జంగయ్య, శ్రీనివాసులు, సలహాదారులుగా ప్రభాకర నిరంజన్, నారాయణ, కార్యవర్గ సభ్యులుగా గోవర్ధన్‌తో పాటు పలువురిని సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సదర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను ఆర్టీసీ యాజమాన్యం పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## విద్వాంసుడి మృతిపై మంత్రి సంతాపం

కొల్లాపూర్, ఫిబ్రవరి 25: కర్నాటక సంగీత విద్వాంసుడు దారూరి శేషాచారి మృతిపై రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లికృష్ణారావు ఆదివారం ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు. కళారంగానికి శేషాచారి చేసిన సేవలు చరస్మరణీయమని, ఆయన మృతి సంగీత ప్రియులకు తీరని లోటన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.

## పొంచి ఉన్న ప్రమాదం

తాడూరు–గగ్గలపల్లికి వెళ్లే దారిలో కంచెలేని ట్రాన్స్‌ఫార్మర్

తాడూరు, ఫిబ్రవరి 25 : మండలంలోని ఆయా గ్రామాల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ప్రమాదకరంగా మారాయని మండల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రం నుంచి గగ్గలపల్లికి వెళ్లే ప్రధాన రహదారి పక్కన ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు కంచె లేక పోవడంతో పశువులు, మూగ జీవాలు ప్రమాదాల బారిన పడుతున్నాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా మండలంలోని మేడిపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల సమీపంలోని ట్రాన్స్‌ఫార్మర్‌కు రక్షణ కరువైంది. గోవిందాయిపల్లి, ఎంగంపల్లి, గుట్టలపల్లి, అల్లాపూర్ గ్రామాల్లోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లకు కంచె లేక పోవడంతో ప్రమాదాలు జరిగిన ఘటనలు ఉన్నాయంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఆయ